కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
మంగళవారం 23, జనవరి 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ





# జై శ్రీరామ్ నినాదంతో దద్దరిల్లిన గార్ల

**కెరటం న్యూస్, గార్ల ప్రతినిధి :** అయోధ్య రామ మందిరంలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకొని గార్ల మండలం లో శ్రీ రాముడి శోభా యాత్ర ఘనం గా నిర్వహించారు. 500 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఎట్టకేలకు అయోధ్య రామమందిరం కల సాకారమైన శుభ సందర్భంగా స్థానిక నూతన వర్తక సంఘం భవనం లో సహకారంతో ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం మధ్యాహ్నం 12.20 గంటలకు ప్రారంభమవ్వగా 12.29 గంటలకు బాల రాముడి ప్రాణప్రతిష్ఠ జరిగింది. గార్ల మండల కేంద్రంలో మిగతా 2లో..

# హైకోర్టు కోసం అగ్రికల్చర్ యూనివర్శిటీ భూములను కేటాయించడం అన్యాయం

### భవిష్యత్ పరిశోధనలకు, జీవవైవిద్యానికి నష్టం చేసే చర్యలను వెనక్కి తీసుకోవాలి, అగ్రికల్చర్ విద్యార్థుల దీక్షలకు ఎస్ఎఫ్ఐ-డివైఎఫ్ఐ ల మద్దతు



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర హైకోర్టు నిర్మాణానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్శిటీ భూములను 100 ఏకరాలు కేటాయించడం అన్యాయమని తెలంగాణ రాష్ట్ర వ్యవ సాయ రంగానికి భవిష్యత్ పరిశోధనలు, నూతన ఆవిష్కరణలకు ఈ నిర్ణయం చెంపపెట్టులాంటిది అని ఎస్ఎఫ్ఐ – డివైఎఫ్ఐలు అభిప్రాయపడినవి. యూని వర్శిటీ ముందు గత 14 రోజులుగా ఆందోళనలు చేస్తున్న విద్యార్థుల పోరాటానికి ఎస్ఎఫ్ఐ ,డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీలు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్, ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బి.శంకర్ లు మద్దతు తెలిపి మాట్లడారు. వారు మాట్లడుతూ రాష్ట్ర ప్రభుత్వం యూనివర్శిటీని సంప్రదించకుండా 100 ఎకరాలు ఉద్యానవన యూనివర్శిటీ 43.6 ఏకరాలు,57.4 ఏకరాలు వ్యవసాయ యూనివర్శిటీ భూములను హైకోర్టు నిర్మాణానికి అగమేఘలపై నిర్ణయం తీసుకోని జీ.వో.నెం : 55 తీసుకుని వచ్చారని దీని వల్లన యూనివర్శిటీ లో ఉన్న 400 రకాల వృక్ష జాతులు 80 రకాల పక్షుల జాతులు 350 అరుదైన జాతులు అంతరించి జీవవైవిద్యం నష్టపోయ్యే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో నూతన విత్తన మిగతా 2లో..

# అసంపూర్తి అభివృద్ధి పనుల సమగ్ర నివేదిక సమర్పించాలి

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





**రఘునాథపాలెం, జనవరి 22:** రఘునాథపాలెం మండలంలో అసంపూర్తి అభివృద్ధి పనుల సమగ్ర నివేదిక సమర్పించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం రఘునాథపాలెం మండల తహసీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో రఘునాథపాలెం మండలంలోని అభివృద్ధి పనులపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వివిధ శాఖలచే మండలంలోని మంజూరు అభివృద్ధి పనులు అసంపూర్తిగా ఉన్న వాటి వివరాలు, కారణాలతో సహా నివేదిక సమర్పించా లన్నారు. మండలంలో ఆర్వోఎఫార్ క్రింద పట్టాలు ఇచ్చిన వారికి వారి భూముల్లో పంట ఉండి, నీటి కోసం పంట నష్టం మిగతా 2లో..



# ఎమ్మార్పీ ధరలకే ఎరువులను విక్రయిచాలి

### కూసుమంచి సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ విజయ్ చంద్ర

**కెరటం న్యూస్ నేలకొండపల్లి 22:** ఎరువుల దుకాణదారులు రైతులకు ఎంఆర్పి ధరలకే ఎరువులను పురుగుమందులను విక్రయించాలని లేనియెడల కఠిన చర్యలు తీసుకుంటామని కూసుమంచి సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ విజయ్ చంద్ర మిగతా 4లో..



# స్మార్ట్ కిడ్జ్‌లో జైశ్రీరామ్ ఉత్సవం

3లో

# అసంపూర్తి అభివృద్ధి పనుల సమగ్ర నివేదిక సమర్పించాలి

(మొదటిపేజీ తరువాయి..)

కలగకుండా, బోర్ల డీపెనింగ్ కి అనుమతికి చర్యలు తీసుకోవాలని అన్నారు. మండలంలో ప్రజలకు కావాల్సిన రోడ్లు, డొంకలకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ఏది ప్రజలకు అవసరం, న్యాయమో ఆ పనులు చేపట్టాలన్నారు. మండలంలో ఎక్కడా త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాల, అంగన్వాడీ, గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్న వివరాలు సమర్పించాలన్నారు. శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ విద్యా సంస్థలు, అంగన్వాడీ భవనాలు, ఇతర భవనాలను అధికారులు క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేసి, ముందస్తుగా మరమ్మతులు, నూతనంగా నిర్మాణం కు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ప్రజాపాలన సందర్భంగా గ్రామాల సందర్శనలో ఆరు గ్యారంటీలు కాకుండా ఇతర అత్యవసర సమస్యలు దృష్టికి వస్తే, వాటిపై నివేదిక సమర్పించాలన్నారు. మండల స్థాయి అధికారుల పరిధిలో సమస్యలు పరిష్కారం లేక ఉన్నతాధికారులు, ప్రభుత్వ పరిధిలో పరిష్కారం ఉంటే, అట్టి వాటిని తన దృష్టికి తేవాలన్నారు. మండలంలో ప్రభుత్వ భూమి, అసైన్మెంట్ భూమి, సాగు భూమి, అటవీ భూముల పూర్తి నివేదిక సమర్పించాలన్నారు. ప్రభుత్వ భూములు పేదలకు పట్టాలు ఇచ్చిన చోట, విచారణ చేపట్టి, ప్రభుత్వం ఇచ్చిన పేద లబ్ధిదారులే ఉన్నారా, లేక అమ్ముకోవడం, అన్యాక్రాంతం జరగడం జరిగిందా తనిఖీ చేసి, అట్టివి దృష్టికి వస్తే, అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ భూములు చెందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మండలంలో సహకార శాఖకు సంబంధించి ఉన్న 3 సొసైటీల విషయంలో అవకతవకలపై ఫిర్యాదు ఉంటే, విచారణ చేసి చర్యలు చేపట్టాలన్నారు. డబల్ బెడ్ రూం ఇండ్ల విషయమై పూర్తి వివరాలు సమర్పించాలన్నారు. శాఖల మధ్య సమన్వయం ఉండాలని, అధికారులు సమన్వయంతో పనిచేయాలని, మండల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని మంత్రి తెలిపారు. ఈ సమీక్ష లో జిల్లా సహకార అధికారిణి విజయ కుమారి, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామప్రసాద్, రఘునాథపాలెం ఎంపిపి గౌరీ, ఎంపిడివో రామకృష్ణ, తహసీల్దార్ విల్సన్, సిడిపిఓ కవిత, ఎంఇఓ శ్రీనివాస్, ఎంపిఓ శ్రీనివాస రెడ్డి, ఏడిఏ శ్రీనివాస్, పీఆర్ డిఇ కెవికె. శ్రీనివాస్, ఎఫ్ఆర్ఓ రాధిక, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జైశ్రీరామ్ నినాదంతో దద్దరిల్లిన గార్ల

(మొదటిపేజీ తరువాయి..)

ఈరోజు అయోధ్యలో బాల రాముడు విగ్రహం ప్రతిష్ట చేశారు.కావున దేశవ్యాప్తంగా ఎక్కడ చూసినా శ్రీరాముడి శోభాయాత్రలు నిర్వహించారు. అలాగే గార్ల మండలంలో అయోధ్య రామ మందిరం ప్రాణ ప్రతిష్ట కమిటీ గార్ల వారు అత్యంత భక్తి శ్రద్ధలతో ఈరోజు రాముడి శోభాయాత్ర నిర్వహించారు.పుట్టకొట రామాలయం కి చెందిన సీతారాముల విగ్రహాలను అలంకరించిన తర్వాత గుడికి సంబంధించిన సీతారాముల విగ్రహాలను అలంకరించి, గుడి రథాన్ని కూడా అలంకరించి మొదలైన శోభాయాత్ర గార్ల అంత తిరుగుతూ కన్నుల పండగ గా టపాసులు పేలలుస్తూ, పువ్వులు చల్లుతూ మేళాతాలాలతో జై శ్రీరామ్, జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ గార్ల అంతా కూడా రామమయం గా మారిపోయింది .ముఖ్యంగా అయోధ్య రామ మందిర ప్రాణ ప్రతిష్ట కమిటీ సభ్యులు మరియు శ్రీ గణేష్ యూత్ కమిటీ వారు కార్యక్రమం లో ఎక్కువ పాలుపంచుకున్నారు.ఈ కార్యక్రమంలో అన్ని పనులు దగ్గరుండి చూసుకుంటూ కార్యక్రమాన్ని ముందుకు నడిపించారు.శోభ యాత్ర ముగిసిన తర్వాత నూతన వర్తక సంఘ భవనంలో సీతారాములను ప్రతిష్ఠించిన పుష్పాలంకరణ చేశారు. ఆ తర్వాత శోభాయాత్రలో పాల్గొన్న భక్తులకి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం అంతా కూడా గార్ల లో పెద్దలు, వ్యాపారస్తులు ఉద్యోగులు, అన్ని రంగాల వారు కూడా పాల్గొని అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ శోభా యాత్ర కూడా రథంతో నడిపారు ఆ రథాన్ని కూడా మనుషులే లాక్కొని పుర వీధుల్లో తిప్పారు.భక్తులు కూడా వందల సంఖ్యలో పాల్గొన్నారు .గొప్పగా ఘనంగా ఈ కార్యక్రమం జరిగింది కొంతమంది భక్తులు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఇంత ఘనంగా చేయడం యువత అన్ని వర్గాల వారు ముందుండి అయోధ్య రాముడి అక్షింతలు పంపిణీ దగ్గర నుండి కూడా అయోధ్య రామ ప్రాణ ప్రతిష్ట కమిటీ గార్ల ఎల్లవేళల భక్తులకు కలుపుకుంటూ ఈరోజు అయోధ్య రాముడి ప్రతిష్ట అనంతరం కార్యక్రమం అంతా కూడా ముగిసే వరకు అన్ని పనుల్లో నిమగ్నమై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు రాముడు మీద వారికి ఉన్న భక్తిని చాటి చెప్పారు గార్ల వీధులు మొత్తం తిరుగుతూ మహిళలు,పురుషులు, చిన్నలు,పెద్దలు అనే తేడా లేకుండా డాన్సులు చేస్తూ ముందుకు నడిచారు..సీత రామచంద్రుని సేవించి లడ్డూ పులిహోర, ప్రసాదాలుగా స్వీకరించారు.

# హైకోర్టు కోసం అగ్రీకల్చర్ యూనివర్శిటీ భూములను కేటాయించడం అన్యాయం

(మొదటిపేజీ తరువాయి..)

అభివృద్ధి, వంగడాలు అభివృద్ధి, వ్యవసాయంలో నూతన సంస్కరణలు అమలు కు వేలాది ఎకరాల భూమి అవసరం అని ఔ భూములను యూనివర్శిటీ కి ఉంచి హైకోర్టు కోసం వేరే ప్రాంతానికి తరలించాలని కోరారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు మద్దతుగా ఆందోళనలు ప్రత్యక్షంగా ఆందోళనలు చేస్తామని తెలిపారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా నాయకులు ఎం.స్టాలిన్, వేణు ప్రకాశ్, యూనివర్శిటీ విద్యార్థి నాయకులు రాజ్ కుమార్, శ్రీజ, శంకర్, వంశీ, అరవింద్, మధుకర్, శివజ్యోతి, నవీన్, విక్రమ్ రెడ్డి,భానుచందర్, సుబాష్, అజయ్, సురేందర్,తేజ తదితరులు పాల్గొన్నారు.

# కోయచలకలో బీఆర్ఎస్‌కు షాక్

## పలువురు కాంగ్రెస్‌లోకి చేరికలు



**రఘునాథ పాలెం, కెరటం న్యూస్ ప్రతినిధి:** సోమవారం కోయచలకలో మాజీ సర్పంచి మేళచెరువు రాంప్రసాద్ ఆధ్వర్యంలో పలు కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లో జాయిన్ అయినారు. వీరికి మండల నాయకులు రేగుచలక మాజీ సర్పంచ్ ఎండపల్లి సత్యం, కోయచలక ఉప సర్పంచ్ చెరుకూరి పూనచంద్రరావు, సీనియర్ నాయకులు మాదంశెట్టి హనుమంతరావు, గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకూరి సీతారాములు, చెరుకూరి ముత్తయ్య గారు. మాదంశెట్టి సీతారాములు, అమరం అప్పారావు, కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుపు రామాచారి, తోట పుల్లయ్య, మాదాసు వెంకటేశ్వర్లు, బలుసు పాటి యేసయ్య, శేషయ్య, రాము మేడి అయోధ్య, నకిరేకంటి రాము బెల్లంకొండ విశ్వనాధ%శీ%, బలుసు పాటి నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తోట పెంటయ్య, అమరం పరమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో ఘనంగా నిర్వహించిన అయోధ్య బాల రాముని ప్రతిష్టా కార్యక్రమాలు

- జై శ్రీరామ్ నినాదంతో మారుమోగిన దేవాలయాలు, పలు ప్రాంతాలు
- రామాలయం చైర్మన్ పల్లపోతుల ప్రసాదరావు ఆధ్వర్యంలో ఘనంగా భక్తి కార్యక్రమాలు



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిరలో సోమవారం జైశ్రీరామ్ అనే నినాదంతో మారు మోగింది. అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని దేశం యావత్తు ఘనంగా నిర్వహించారు. దానిలో భాగంగా మధిర పట్టణము మరియు మండలంలో ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహించారు. ఉదయం బజార్ల లో జైశ్రీరామ్ అనే నినాదంతో శ్రీరామ శోభాయాత్రను నిర్వహించారు. పలు గ్రామాల్లో దేవాలయాల్లో ఉదయం నుంచి పూజా కార్యక్రమాలు మరియు అనేక భక్తి కార్యక్రమాలు నిర్వహించారు. మధిర రామాలయంలో ఉదయం నుంచి భక్తులతో కిక్కిరిసిపోయింది. రామాలయంలో భక్తుల కోసం వేద మంత్రోచ్ఛారణ, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కమిటీ చైర్మన్ పల్లబోతుల ప్రసాద్ ఆధ్వర్యంలో భక్తి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మధిర లడక్ బజార్లో భారీగా కార్యక్రమాలు నిర్వహించారు. లడక్ బజార్లో శ్రీరాముని భక్తి పాటలతో కోలాటాన్ని ప్రదర్శించారు. ఈ ప్రదర్శన భక్తులను అమితంగా ఆకట్టుకుంది. బాల రాముని ప్రతిష్టా కార్యక్రమాన్ని వీక్షించటానికి పట్టణాల్లో గ్రామాల్లో పలు కూడళ్ళు లో ఎల్.ఈ.డి పెద్ద తెరలను ఏర్పాటు చేశారు. బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరిగే సమయంలో ఆయా ప్రాంతాల్లో జైశ్రీరామ్ నినాదంతో మారు మోగిపోయింది. భక్తులు పారవశ్యంతో ఈ కార్యక్రమాన్ని వీక్షించారు.అనంతరం దేవాలయాల్లో భక్తులకు అక్షింతలు వేసి పూజలు నిర్వహించారు. తదనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. మధిర రామాలయంలో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మధిర సిమ్మర్స్ క్లబ్ ఆధ్వర్యంలో రామాలయం రోడ్ లో ప్రసాదం పంపిణీ చేశారు. మధిరలో వినాయకుని గుడి,కళ్యాణ వెంకటేశ్వర స్వామి గుడి, మరియు పలు ప్రాంతాల్లో భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. బాల రాముని ప్రతిష్టా కార్యక్రమం తో మధిర ప్రాంతంలో జైశ్రీరామ్ మేనియాతో భక్తులు పరవశ్యంలో మునిగిపోయారు.

# మాజీ ఎంపీటీసి ముత్తమ్మకు నివాళులు



**రఘునాథ పాలెం, కెరటం న్యూస్ ప్రతినిధి:** రేగులచలక గ్రామనికి చెందిన మాజీ ఎంపీటీసి సభ్యురాలు కన్నీపోగు ముత్తమ్మ సోమవారం మరణించినారు. వారి కుటుంబాన్ని రేగులుచిలక మాజీ సర్పంచ్ ఎండపల్లి సత్యం కోయచలక ఉపసర్పంచ్ చెరుకూరి పూర్ణచంద్రరావు కోయచలక మాజీ ఉప సర్పంచ్ మేళ్లచెరువు రాంప్రసాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెరుకూరి సీతారాములు ఎండపల్లి జగన్మోహన్ రావు వెంకటేష్ మాధంశెట్టి సీతారాములు సీనియర్ నాయకులు బలుసుపాటి యేసయ్య శేషయ్య అయోధ్య కన్నీపోగు వెంకటేశ్వర్లు గారు పగిడి ముక్కల వెంకటేశ్వర్లు కన్నె పోగు నాగేశ్వరరావు వీరయ్య తదితరులు నివాళు లర్పించి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది.

# స్మార్ట్ కిడ్జ్‌లో జైశ్రీరామ్ ఉత్సవం

## ఆకట్టుకున్న చిన్నారుల జైశ్రీరామ్ అక్షరాలతో ప్రదర్శన








**ఖమ్మం, జనవరి 22, కెరటం న్యూస్:** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో సోమవారం జైశ్రీరామ్ ఉత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల చిన్నారులు జైశ్రీరామ్ అక్షరాల ఆకృతిలో నిర్వహించిన ప్రదర్శన ప్రత్యేకతను సంతరించుకుంది. జైశ్రీరామ్ ఫ్లాష్ కార్డ్స్ తో విద్యార్థులు ఉత్సాహంగా ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. అయోధ్య రామాలయం లో బాల రాముడి ప్రాణ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా పాఠశాలలో ఈ జైశ్రీరామ్ ఉత్సవాన్ని ఘనంగా జరిపారు. అయోధ్య లైవ్ కార్యక్రమాన్ని పాఠశాల చిన్నారులు స్క్రీన్ పై తిలకించి పులకించి పోయారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ 500 సంవత్సరాల నాటి కల సోమవారం సాకారమైన సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ఆధ్యాత్మిక సంబరాలు నిర్వహిస్తున్నారన్నారు. పితృవాక్య పరిపాలనకు జగదభి రాముడు ప్రతీకగా నిలిచి ధర్మ సంరక్షణ కోసం కృషి చేసిన మహా వ్యక్తి అని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింత నిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యం

- సంస్థాగత నిర్మాణ లక్ష్యాలను పూర్తి చేయండి
- నగర సమితి సమావేశంలో పోటు ప్రసాద్

50




**ఖమ్మం, కెరటం న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యమని పోరాటాలకు ప్రజలను సంసిద్ధులను చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పిలుపునిచ్చారు. పోరాటాలు లేకుండా ఈ దేశంలో ఏ సమస్య పరిష్కారం కాలేదన్నారు. సిపిఐ ఖమ్మం నగర సమితి సమావేశం సోమవారం గిరిప్రసాద్ భవన్లో జరిగింది. నగర కార్యదర్శి ఎస్కె జానిమియా అధ్యక్షతన జరిగిన సమావేశంలో పోటు ప్రసాద్మాట్లాడుతూ పాలకులు ప్రజలను విస్మరించి పాలన సాగిస్తున్నారని ముఖ్యంగా కేంద్రంలో మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలను వంచించిందని మరోసారి అధికారంలోకి వచ్చేందుకు అయోధ్య శ్రీరాముడంటూ కొత్త నినాదాన్ని ఎత్తుకున్నదన్నారు. ప్రజలను మరోసారి మోసం చేసేందుకు సిద్ధమైన బిజెపికి తగు సమాధానం చెప్పాలని లేని పక్షంలో దేశంలో ప్రజాస్వామ్యమే ప్రమాదంలో పడుతుందన్నారు. బిఆర్ఎస్ ప్రజలను విస్మరించడం వల్లే ఓటమి చెందిందని ప్రజలు బిఆర్ఎస్ ను మోసం చేయలేదని ప్రజలనే బిఆర్ఎస్ మోసం చేసిందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు పూనుకోవాలని ప్రతి హామీని సకాలంలో నెరవేర్చాలని ప్రసాద్ కోరారు. గత ప్రభుత్వంలో అమలైన రైతుబంధు, షాదీముబారక్, కళ్యాణలక్ష్మి తదితర పథకాల సత్వర అమలుకు చర్యలు తీసుకోవాలన్నారు. సంస్థాగత నిర్మాణ లక్ష్యంలో భాగంగా సభ్యత్వం, శాఖల సమావేశాలు, ప్రజా సంఘాల నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. సంస్థాగత నిర్మాణంలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేయాలని ప్రసాద్ కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, కార్పొరేటర్ చామకూరి వెంకన్న, జిల్లా కౌన్సిల్ సభ్యులు గాదె లక్ష్మి నారాయణ, నూనె శశిధర్, ఏనుగు గాంధీ, మోహన్రావు, సైదా, వివిధ ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.



# అయోధ్యలో రాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా పర్ణశాల ఆలయంలో ప్రత్యేక పూజలు

**కెరటం న్యూస్ జనవరి 22 దుమ్ముగూడెం:** అయోధ్యలో సీతారామచంద్రమూర్తి స్వామివారి విగ్రహ ప్రతిష్ట పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం దక్షణ అయోధ్య పేరుగాంచిన పర్ణశాల సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అయోధ్యలో జరిగే శ్రీరామచంద్ర స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా పర్ణశాల దేవాలయంలో సోమవారం స్వామివారికి సహస్రనామార్చన , రామ రక్షా స్తోత్రం, విష్ణ సహస్రనామార్చన పారాయణ విశేష ప్రసాద నివేదన భక్తులకు వితరణ సాయంకాలం ఆలయం చుట్టూ దీపారాధన కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా పర్ణశాల గ్రామస్తులు భక్తులు శ్రీరామ నామ స్మరణ చేస్తూ మండల కేంద్రం లక్ష్మీనర%శీ% వరకు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు పర్ణశాలలో అన్న దాన కార్యక్రమం చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆలయ అధికారులు సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# నాట్ సారా తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసిన దుమ్ముగూడెం పోలీసులు

**కెరటం న్యూస్ జనవరి 22 దుమ్ముగూడెం:** అక్రమంగా నాటు సారా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను దుమ్ముగూడెం పోలీసులు అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేశారు దీనికి సంబంధించిన వివరాలకు వెళ్తే సోమవారం మధ్యాహ్నం 12 గంటల సమయం సమయంలో హెడ్ కానిస్టేబుల్ కృష్ణయ్య మరియు స్టేషన్ సిబ్బంది తో కలిసి చిన్నబందిరేవు గ్రామం వద్ద వాహన తనికీలు నిర్వహిస్తూ ఉండగా ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వస్తు పోలీసులను చూసి కంగారు పడుతూ ద్విచక్ర వాహనాన్ని వెనక్కి తిప్పుకొని వెళుతుండగా వారిని వెంబడించి పట్టుకొని వారి సోదా చేయగా వారి వద్ద 32 లీటర్ల నాటు సారాయి దొరికింది దాని విలువ 12800/- ఉంటుందని వారు తెలిపారు వారి వివరాలు తెలుసుకోగా.భూక్యా వీరు బుక్యా శ్రీకాంత్ సుజ్ఞానపురం తులని తెలిసింది నాటు సారాయి ని రాష్ట్రంలో లో తక్కువ ధరకు కొని చుట్టుపక్కల గ్రామాల్లో ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు నాటు సారా అమ్ముతున్న వ్యక్తులు తెలిపినట్లు పోలీసులు తెలిపారు అదుపులోకి తీసుకున్న వ్యక్తుల నుండి చెప్పగా మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకొని , అట్టి వ్యక్తిని అదుపులోకి తీసుకొని వాహనాలను నాటు సారాయి తో సహా స్టేషన్ కు ఫలించగా ఎస్సై కేశవ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సీపీ సునీల్ దత్‌ను కలిసిన కాంగ్రెస్ నేత నల్లమల



58

**రఘునాథ పాలెం, కెరటం న్యూస్ ప్రతినిధి:** సోమవారం ఉదయం ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన చాంబర్ ఆఫ్ కామర్స్ ఎగుమతి శాఖ అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లమల ఆనంద్ ఈ సందర్భంగా నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కాంగ్రెస్‌లో పలు కుటుంబాలు చేరిక



**రఘునాథ పాలెం, కెరటం న్యూస్ ప్రతినిధి:** మంత్రి తుమ్మల సూచనల మేరకు సోమవారం బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి 3 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచి చెరుకూరి పూర్ణచంద్రరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదంశెట్టి హనుమంతరావు చెరుకూరు సీతారాములు మాద%శీ%శెట్టి సీతారాములు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మధిరలో న్యాయవాదుల క్రీడా పోటీలు



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** రిపబ్లిక్ డే ను పురస్కరించుకొని న్యాయవాదుల క్రీడా పోటీలకు గాను క్రికెట్ ప్రాక్టీస్‌లో పాల్గొన్న న్యాయమూర్తి కార్తిక్ రెడ్డి, న్యాయవాదులు కోర్టు సిబ్బంది. ప్రాక్టీస్ సెషన్లో ఉత్సాహంగా పాల్గొని సీనియర్ జూనియర్ న్యాయవాదులతో స్నేహపూర్వక వినోదాన్ని పంచుకున్న న్యాయమూర్తి కార్తీక్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రేపటినుండి న్యాయవాదుల ఆటల పోటీలునిర్వహించనున్నట్లు సీనియర్ న్యాయవాది దేవరపల్లి సుబ్రహ్మణ్యం తెలిపారు. పోటీల్లో భాగంగా క్రికెట్ పోటీలను స్థానిక టివిఎం ఉన్నత పాఠశాల ఆవరణలో గాని, పాత కోర్టు ఆవరణలో గాని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

# స్విమ్మర్స్ ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ





**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పులిహోర, దద్దోజనం కార్యక్రమాన్ని అధ్యక్షులు మధిరస్విమ్మర్స్ అసోసియేషన్ ఆఫీస్ ఎదురుగా రామాలయం రోడ్డు లో జంగా నరసింహారెడ్డి అరుణ గారి మనవడు రుశాంక్ కార్తీక రెడ్డిప్రారంభించారు. బిజెపి నాయకులు ఏలూరి నాగేశ్వరరావు దంపతులు జంగా శ్రీనివాస్ రెడ్డి వనమా సూరి, పల్ల బోతుల ప్రసాద్, చల్లా సత్యనారాయణ, జింకల కోటేశ్వరరావు, ఇన్నాల్ రాము, గందూరి రాంబాబు, రంగిశెట్టి శ్రీనివాసరావు, బజాజ్ సాంబిరెడ్డి,శీలం శ్రీనివాస్‌రెడ్డి (ఎన్ఎస్ఆర్ రెడ్డి), బనిగండ్లపాటి మూర్తి,ఓటుకూరి భాస్కరరావు, కొంక నారాయణ,వరుణ్,కస్తాల సతీష్,గొల్లపల్లి శ్రీనివాసచారి, సముద్రాలు ఉపేందర్,ఇరుకుల్ల సురేష్ ,వందనపు శ్రీనివాసరావు, కాజా కిరణ్, ఎల్ఐసి కృష్ణారెడ్డి, సుకూర్ రెహమాన్ శ్రీనివాసాచారి సైదా నాయక్,మహేష్, కొత్తూరు రమేష్, జానీ, అంకమ రావు, ఎమ్ రాంబాబు, సిహెచ్ మూర్తి, మరియు మహిళా స్విమ్మర్లు జంగా అరుణ సాయి నాగిని జె. ప్రసాదు తదితరులు పాల్గొన్నారు. 2)వినాయకుడి గుడి వద్ద స్లిమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ఏలూరు నాగేశ్వరావు, రిపోర్టర్ ముప్వ రామకృష్ణ, వనమా సూరి, జంగా శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.

# భరత్ విద్యా సంస్థలలో ఘనంగా రామమందిర ప్రారంభోత్సవ పంచ దీపాల కార్యక్రమం




**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఖమ్మం జిల్లా మధిర పట్టణంలోని భరత్ విద్యా సంస్థల అధినేతలు శీలం విద్యాలత వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం అయోధ్యలో రామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ఈ పాఠశాల ఆవరణలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించా రు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలలో పంచ దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు అయోధ్యలో రామ మందిర ప్రారంభోత్సవ విశిష్టతను గురించి క్లుప్తంగా వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు,ఉమా, డీన్ రవీందర్ రెడ్డి,స్రవంతి, నాగరాజు, పాషా, అజీమ్,గణేష్,రమేష్,హెప్సిబా, రాజేశ్వరి, రాజ్యలక్ష్మి, శశికళ, లావణ్య, సీత, జ్యోతి,పద్మ, స్వాతి,నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీ ధరలకే ఎరువులను విక్రయించాలి

(మొదటిపేజీ తరువాయి..)

హెచ్చరించారు. సోమవారం మండలంలోని మంగాపురంతండ గ్రామంలో శ్రీ తిరుమల ఫెర్టిలైజర్స్, శ్రీరామ ఫెర్టిలైజర్స్ దుకాణాలు రాజారాంపేట, నాచేపల్లి పిఎసిఎస్ పరిధిలోని మంగాపురంతండా, ముజ్జుగూడెం సబ్ సెంటర్ లను, రాజేశ్వరపురం పిఎసిఎస్ లను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఫెర్టిలైజర్ ఇన్వెంటరీ వెరిఫికేషన్ సిస్టం క్రింద ఆయా దుకాణాలను, కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఆయా దుకాణాలు కేంద్రాలలో రైతులకు విక్రయిస్తున్న ఎరువులు, పురుగుమందుల స్టాకు వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను స్వయంగా పరిశీలించి పలు ఆదేశాలు చేశారు. ఎరువులు, పురుగు మందులను కొంటున్న రైతులకు ఎరువుల దుకాణదారులు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలన్నారు. రైతు నుండి సంతకం తీసుకొని ఈపాస్ మెషిన్ నందు ఆధార్ కార్డు నెంబర్ టైప్ చేసి ఎరువులు విక్రయించాలన్నారు. దుకాణాలలో బిల్లు పుస్తకాలు, స్టాక్ రిజిస్టర్, భౌతిక నిల్వలు సమానంగా ఉండాలన్నారు. లేని ఎడల చర్యలు తప్పన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి దేశబోయిన అరుణకుమారి ఉన్నారు.

# నా గెలుపుకు కృషి చేసిన ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటా: మంత్రి తుమ్మల



**రఘునాథ పాలెం, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఖమ్మం శాసనసభ ఎన్నికలలో తనను గెలిపించిన ప్రతి కార్యకర్తకు అండగా నిలిచి వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. సోమవారం సాయంత్రం కోయచలక ఉప సర్పంచ్ చెరుకూరి పూర్ణచంద్రరావు నివాసనికి వ్యవసాయసాయ శాఖ సహకారశాఖ మంత్రి తుమ్మలనాగేశ్వరావుకు రావడం జరిగింది తుమ్మల మాట్లాడుతూ తనను గెలిపించిన ప్రతీకార్యకర్తకు ధన్యవాదములు తెలియజేసినారు. కార్యకర్తలకు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు పాల్గొన్నారు వారు యండపల్లి సత్యం చెరుకూరి పూర్ణచంద్రావు చెరుకూరి సీతారాములు మాజీ ఉపసర్పంమేళ్లచెరువు రాంప్రసాద్ చేరు కూరి ముత్తయ్య మాధంశెట్టి హనుమంత్రావు మాధంశెట్టి సీతారాంలుగారు యనపల్లి వెంకటేష్ జగ్గయ్య వంకలపాటి వెంకటేష్ తోట పుల్లయ్య మాదాసు వెంకటేశ్వర్లు మడుపు రామాచారి అమరం అప్పారావు ఎంపీటీసీ దంపతులు శేషయ్య ఏసుగారు గుంటి నాగారుజు మాధంశెట్టి సంపత్ తోట నరేష్ కోటపాడు సర్పంచ్ దం పతులు కోయచలక రేగుల చలక కాంగ్రెస్ నాయకులు రఘనడపాలెం మండలనాయకులు పాల్గొన్నారు.

# అక్రమ డిప్యూటేషన్‌పై ఇతర మండలంలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలి జీతం నిలుపుదల చేయాలి

## ఆదివాసి సంక్షేమ పరిషత్ డిమాండ్

**కెరటం న్యూస్ జనవరి 22 దుమ్ముగూడెం:** చర్ల మండలం కుదునూరు స్కూల్ కాంప్లెక్స్ పరిధి బూరుగు పాడు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు అక్రమ డిప్యూటేషన్ పై దమ్మపేట మండలం మందలపల్లి పాఠశాలలో నిర్వహిస్తున్నందున ఆమె జీతభత్యం నిలుపుదల చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ డిమాండ్ చేసింది ఈ మేరకు సోమవారం కుదునూరు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విజయ బాబుకి ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షులు సోంది మల్లు దొర వినతి పత్రాన్ని అందజేశారు అనంతరం సోందె మల్లుదొర మాట్లాడుతూ బూర్గుపాడు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలిని ఆ పాఠశాల



విద్యార్థిని విద్యార్థులకు పాఠాలు చెప్పాకుండా పైరవితో డిప్యూటేషన్ పై దమ్మపేట మండల%శీ% మందలపల్లి హైస్కూల్ కి వెళ్లి విధులు నిర్వహిస్తుంటే బూర్గుపాడు స్కూల్ లో పనిచేస్తున్నట్లు జీతం ఎలా ఇస్తారని ప్రశ్నించారు బూర్గుపాడు పాఠశాలలు చదువు చెప్పే వారు లేక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతున్నా అధికారులు లంచాలకు మరిగి అక్రమ డిప్యూటేషన్ల చేస్తున్నారని ఆరోపించారు ఇదే కుదునూరు కాంప్లెక్స్ పరిధిలోని వీరాపురం పాఠశాలలో ఉపాధ్యాయులు లేక మూతపడి ఉన్నప్పటికీ పాఠశాలకు మాత్రం డిప్యుటేషన్ప ఉపాధ్యాయుని పంపడం అధికారులకు చేతకాలేదని మ్యాథమెటిక్స్ ఫిజిక్స్ పాఠాలు చెప్పే ఉపాధ్యాయులునీ బయాలజీ సైన్స్ పాఠాలు బోధించడానికి డిప్యూటేషన్ పై వందల కిలోమీటర్ల దాటి ఇతర మండల పాఠశాలలకు పంపడం మాత్రం చేతనైందని అన్నారు ఈ విషయంపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేశామని అక్రమ డిప్యూటేషన్ ని రద్దు చేస్తా నీ హామీ ఇచ్చారని ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ డిప్యూటేషన్ రద్దుచేసి యధావిధిగా తను గతంలో విధులు నిర్వహించిన పాఠశాలకు వెనక్కు రప్పించాలని అక్రమ డిప్యూటేషన్ పై పనిచేసిన రోజులలో జీతభత్యాలను నిలుపుదల చేయాలని లేని పక్షంలో పాఠశాలను పూర్తిగా మూసివేయించి రోడ్ల మీదికి వస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నాయకులు బెల్లం రాంబాబు రమేష్ విజయ రామ్ తదితరులు పాల్గొన్నారు.

# శివుని విగ్రహాన్ని ప్రారంభించిన పువ్వాళ్ళ దుర్గాప్రసాద్




**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి:** వైరా మండలం రెబ్బవరం గ్రామం హిందూ స్మశాన వాటిక వద్ద ఎర్పాటు చేసిన శివుని విగ్రహం, చేతి పంపు బోరును, భూమి దాత శిలాఫలకాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సోమవారం ప్రారంభించారు. రెబ్బవరం హిందూ స్మశాన వాటికలో ఎర్పాటు చేసిన శివుని విగ్రహాన్ని కీ.శే. తాళ్లూరి శేషయ్య (రిటైర్డ్ టీచర్) జ్ఞాపకార్థం వారి భార్య తాళ్లూరి నాగలక్ష్మి, కుమారులు తాళ్లూరి వెంకటకృష్ణ, తాళ్లూరి రాంబాబు (లేటు), తాళ్లూరి మురళి (ఎన్ఆర్ఐ) బహుకరించారు. చేతి పంపు బోరును కీ.శే. వల్లభి సుబ్బయ్య, శాంతమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు వల్లభి వెంకటేశ్వరరావు బహూకరించారు. స్మశాన వాటిక నిర్మాణం కొరకు రెబ్బవరం మాజీ సర్పంచ్ దాసరి దానియేలు, మాజీ ఉప సర్పంచ్ తాళ్లూరి వెంకటయ్య చేసిన కృషి పలితంగా హిందూ స్మశాన వాటిక నిర్మాణానికి అవసరమైన భూమిని కొలిపాక రామకృష్ణ పరమానందరావు, వారి కుటుంబ సభ్యులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వైరా మండలం అద్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, దాసరి దానియేలు, తాళ్లూరి వెంకటయ్య, వల్లభ శ్రీనివాసరావు, సర్పంచ్ సాధం రామారావు, గుత్తా రామారావు, గుత్తా వెంకటేశ్వరరావు, తూము సుధాకర్, తాళ్లూరి నాగేశ్వరరావు, ఆకుల రమేష్, పొదిల హరినాథ్, పాలేటి నరసింహారావు, తవిడిశెట్టి శ్యాంసుందర్, సామినేని బాబు, దొబ్బల నాగయ్య, దొబ్బల కిట్టయ్య, గుత్తా నాగరాజు, చిత్తారు శ్రీను, భక్తుల రామకృష్ణ, వనమా చిన్న సత్యనారాయణ, గుడిమెట్ల మోహనరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పోదెం వీరయ్యకి ఎమ్మెల్సీ ఇచ్చి క్యాబినెట్ హెూదా కల్పించాలి

**కెరటం న్యూస్ జనవరి 22 దుమ్ముగూడెం :** కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాన్ని నమ్మి పట్టిన జెండాను విడవక ఇతర పార్టీల ప్రలోభాలకు తలొగ్గక ఎన్ని అవాంతరాలు వచ్చినా తట్టుకొని ఎన్నికలలో గెలిచినా ఓడినా నికార్సైన నాయకుడిగా 35 సంత్సరములుగా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటున్న భద్రాచలం మాజీ శాసనసభ్యులు పిసిసి ఉపాధ్యక్షులు పోదెం వీరయ్య కి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి క్యాబినెట్ హెూదా కల్పించాలని కాంగ్రెస్ పార్టీ దుమ్ముగూడెం మండల కమిటీ ఏకగ్రీవ తీర్మానం చేసింది సోమవారం ములకపాడు అతిధి గృహంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగి%శీ%ది ఈ సమావేశ ంలో మండల అధ్యక్షులు లంక శ్రీనివాసరావు నిర్మాణాన్ని ప్రవేశపెట్టగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు అనంతరం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు పోదెం వీరయ్య కార్యకర్తలును ఉద్దేశించి మాట్లాడుతూ రానున్న పార్లమెంట్, స్థానిక సంస్థ ఎన్నికల్లో అత్యధిక



స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు వెంటనే గ్రామస్థాయి కమిటీలను పూర్తి చేయాలని మండల అధ్యక్షుడినీ ఆదేశించారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు లంక శ్రీనివాసరావు ( అబ్బులు) సీనియర్ కాంగ్రెస్ నాయకులు శిరపు అప్పల రెడ్డి,జువాల వేమన రెడ్డి, పిలక వెంకట రమణారెడ్డి, మందపాటి అప్పిరెడ్డి,దర్శి సాంబశివ రావు, అన్నె నారాయణమూర్తి, రాజా రెడ్డి కనుబుద్ది దేవా, సోడి చలపతి లంక శివ, తెల్లం హరికృష్ణ,తోటమళ్ళ సంగీతరావు, వేముల వెంకటేశ్వరావు,పూజారి సూర్యచంద్రరావు,కుంజా శ్రీను,తోటమళ్ళ సుధాకర్,బత్తుల శోభన్, మద్దుకూరి వెంకట్రావు సరియం వీర్రాజు, కంగాల వెంకటేష్ , వీరమచనేని వినీల్ ,సర్పంచులు తెల్లం వరలక్ష్మి, వర్ష చిన్నారావు,కొర్స అశ్విని, ఎంపీటీసీ తెల్లం భీమరాజు, మద్ది రాము, సోడి రామచిట్టి,గుమ్మడి శ్రీను, నాగశంకర్ రెడ్డి,కోడి చంటి, జిలకర వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# రెండవ విడత దళితబంధు లబ్దిదారులకు నిధులను వెంటనే విడుదల చేయాలి

**కెరటం న్యూస్ జనవరి 22 దుమ్ముగూడెం:** మండలంలో రెండవవిడత మంజూరైన దళితబంధు నిధులు వెంటనే విడుదల చేసి లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరుతూ దళిత బందు లబ్దిదారులు సోమవారం దుమ్ముగూడెం ఎంపీడీవో. ముత్యాలరావుకి వినతి పత్రం అందజేశారు ఈసందర్భంగా దళితబంధు లబ్ధిదారులు మాట్లాడుతూ తెలంగాణా ప్రభుత్వం రెండవవిడత దళితబంధు పథకం క్రింద మమ్ములను ఎంపిక చేశారని అక్టోబర్ నెలలో వచ్చిన ఎన్నికల కోడ్ కారణంగా తాత్కాలికంగా వాయిదా వేశారని ఆయనకు తెలిపారు మంజూరు అయిన యూనిట్లను వెంటనే ఇప్పించి మమ్ములను ఆదుకోవాలని వారు ఆయనను కోరారు. ఈకార్యక్రమంలో దళితబంధు లబ్ధిదారులు కాల్వ పూర్ణయ్యా. దామెర్ల శ్రీనివాసరావు. పొడుతురి నాగరాజు. జిలకర గంగరాజు. దేగల రవి. ఈటె సమ్మయ్య. పిట్టా పూర్ణయా. రాయపూడి పుష్పరాజు. అనిల్. జెట్టి రామకృష్ణ. జక్కా రాజు. గణేష్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కెల్లా శేఖర్. నోముల రామిరెడ్డిలు పాల్గొన్నారు.